33 మందికి కారుణ్య నియామకాలు

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్టీసీలో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన ఉద్యోగుల కుటుంబీకులకు మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కృతికా శుక్లా కారుణ్య నియామకం కింద 33 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఖాళీల సంఖ్య, రోస్టర్, సీనియారిటీ ప్రకారం అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇచ్చినట్టు తెలిపారు. ఉద్యోగం పొందిన అభ్యర్థులకు గ్రామ స్థాయిలో ప్రజాసేవ చేసే అవకాశం దొరికిందని, చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేయాలని అభ్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీధర్ రెడ్డి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్టీసీ రీజనల్ మేనేజర్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజారవాణా అధికారి ఆర్.వి.ఎస్.నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ బృందం

8న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభ

ప్రజాశక్తి - కాకినాడ

ఎస్.ఎఫ్.ఐ 28వ జిల్లా మహాసభల పోస్టర్‌ను పి.ఆర్. డిగ్రీ కళాశాల ఎదుట ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి టి. రాజా విడుదల చేశారు. ఈ సందర్భంగా టి.రాజా మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాలు వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 28వ జిల్లా మహాసభలు కాకినాడ శీలం యుటిఎఫ్ కార్యాలయంలో డిసెంబర్ 8వ తేదిన జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలకు ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఇళ్ళ వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఏ. అశోక్ హాజరవుతున్నారన్నారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఎయిడెడ్ విద్యాసంస్థల పరిరక్షణ కోసం, సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని, బడి సమయానికి బస్సులు నడపాలని, పెంచిన ఫీజులు తగ్గించాలని, మున్సిపల్ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని, నూతన భవన నిర్మాణం చేయాలని అనే ఉద్యమాలు పోరాటాలు చేసిన కాకినాడ కేంద్రంలో జరుగు తున్న మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేస్తున్న తరుణంలో నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని అందరికి విద్యా ఉపాధి కల్పించాలని పోరాడుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి నిధులు కేటాయించడం మానేసి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇస్తూ దేశంలో విద్యను అందని ద్రాక్షగా తయారు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎంజి సూరిబాబు, జిల్లా నాయకులు జి. దినేష్ కుమార్, నగర నాయకులు ప్రసాద్, పావని, రమ్య తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

హమాలీల అష్టకష్టాలు

- అరకొర కూలీ డబ్బులతోనే కుటుంబాల పోషణ
- పీఎఫ్, ఇఎస్ఐ వంటి కనీస సౌకర్యాలు కరవు
- బేవరేజెస్ కార్మికుల కష్టాలు
- పట్టించుకోని సిగ్మా యాజమాన్యం

మద్యం బాటిళ్లను లోడింగ్ చేస్తున్న కూలీలు (ఫైల్)

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రభుత్వ విధానాల వలన ధరలు ఆకాశాన్ని అంటుతుంటే మరో వైపు ఉపాధి పనులు తగ్గుతున్నాయి. ఫలితంగా రెక్కాడితేగాని డొక్కాడని కార్మికులు కుటుంబాలను పోషించుకోలేక అర్ధాకలి బతుకులతో అష్ట కష్టాలు పడుతున్నారు. పెట్టుబడిదారుల ఆదాయం పెరగడానికి రక్తాన్ని చిందిస్తున్నప్పటికీ కార్మికుల ఆదాయం మాత్రం పెరగడంలేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచక పోవటంతో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్న వారిలో బేవరేజెస్ హమాలీ కార్మికులు కూడా కొట్టుమిట్టాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్ బిసిఎల్) ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ (ఐఎంఎఫ్ఎల్) డిపోలు ఉమ్మడి జిల్లాలో మూడు చోట్ల ఉన్నాయి. కాకినాడ జిల్లా సామర్లకోటలో 63 మంది, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో 50 మంది, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో 60 మంది బేవరేజెస్ హమా లీలుగా దాదాపు 28 ఏళ్లుగా పని చేస్తున్నారు. రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న మద్యం సీసాలను డిపోల్లో ఎగుమతి, దిగుమతి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వాలనూతన ఆర్థిక విధానాల వల్ల రోజు రోజుకీ నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగు తున్నాయి. హమాలీల శ్రమను దోచుకుంటున్న సిగ్మా యాజమాన్యం మాత్రం వీరి కూలీరేట్లను పెంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని హమాలీలు రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల నుంచి ఆందోళనలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం గానీ, యాజమాన్యాలు గానీ స్పందించడం లేదు.

సౌకర్యాలు కరవు

ఎగుమతులు దిగుమతి సమయాల్లో హమాలీలకు బేవరేజ్ కంపెనీ వద్ద యాజమాన్యం కనీస సౌకర్యాలు కూడా కల్పించలేక పోతుంది. మరుగుదొడ్లు, సైకిల్ స్టాండ్, కనీసం భోజనాలు చేసేందుకు కూడా సరైన వసతులు కూడా లేవు. లోడింగ్, అన్ లోడింగ్ చేసే సమయాల్లో ఒక్కోసారి బీరు బాటిల్లు పగిలిపోయి గాయాలు పాలవుతున్నా పట్టించుకునే నాథులు లేరు. పీఎఫ్, ఇఎస్ఐ వంటి వ్యక్తిగత సౌకర్యాలు కూడా లేకుండానే భద్రత లేని బతుకులు ఈడుస్తున్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇళ్ల స్థలాలు గాని ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కోర్కెలను పరిష్కరించాలి

ఉద్యోగ భద్రత కల్పించి, ఎగుమతి కూలి రేట్లు పెంచాలనే హమాలీల న్యాయమైన కోర్కె లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు కూడా కల్పించాలి. హమాలీలను నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.

బాలం శ్రీనివాస్, సిఐటియు జిల్లా కార్యదర్శి, హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు

కూలి పెంచాల్సిందే...

డిపో ప్రారంభం నుండి 28 సంవత్సరాలుగా పనిచేస్తున్నాను. అప్పటి నుంచి ఎగుమతి కూలీ రేట్లు పెరగలేదు. పెరుగుతున్న ధరల వలన అప్పులు చేసి కుటుంబాలను పోషించు కుంటున్నాం. ఒక్కో బాక్స్‌కు రూ. 7 ఇస్తున్నారు. దానిని కనీసం రూ.10 కి పెంచి ఇవ్వాలి.

బుర్రే ఆదినారాయణ,హమాలీ, సామర్లకోట

సమస్యను పరిష్కరించకుంటే సమ్మెలోకి..

బేవరేజెస్ హమాలీల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తాం. గత వారం రోజులుగా శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తున్నాం. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలి లేకపోతే 10 వ తేదీ నుంచి సమ్మెలోకి వెళతాం.

వి. కొండలరావు, హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి

ఓటర్ల జాబితాపై సమగ్ర పరిశీలన

- 8వ తేదీ వరకు గడువు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని కాకినాడ సిటీ నియోజకవర్గ ఇఆర్ఒ, నగరపాలకసంస్థ కమిషనర్ కె.రమేష్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఎఇఆర్ఒలు, ఎన్నికల సిబ్బందితో ఈ అంశంపై సమీక్షించారు. అర్బన్ తహాశీల్దార్ వైహెచ్ఎస్ సతీష్‌తోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు. రమేష్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో దోషాలను సరిచేయడం, మార్పులు, చేర్పులు, 18 ఏళ్ళు నిండే యువత ఓటర్లుగా నమోదు చేసే ప్రక్రియకు ఈ నెల 8వ తేదీ వరకు గడువు ఉందన్నారు. వచ్చిన దరఖాస్తులను ఆయా బూత్‌లెవెల్ అధికారులు పూర్తిస్థాయిలో సమగ్రంగా పరిశీలించి నిర్ధారణ చేసుకుని తమకు పంపాలన్నారు. కాకినాడ సిటీ పరిధిలోని 233 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఈ అంశంపై అక్కడి బీఎల్‌వోలు ఎన్నికల సంఘం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా జాబితాలను సమీక్షించాలన్నారు. దరఖాస్తులు స్వీకరించేందుకు మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉన్నందున ప్రజల్లో అవగాహన కల్పించి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. ఈ అంశంపై బీఎల్‌వోలతో కూడా ఇఆర్ఒ రమేష్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు ఇచ్చారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం ఎన్నికల సంఘం ఆదేశాలనుసారం తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. అలాగే ఓటర్ కార్డుతో అనుసంధానం చేసే ప్రక్రియను కూడా మరింత వేగవంతం చేయాలని కోరారు.

పాఠశాలలకు ఏకకాలంలో పరీక్షా పత్రాలు

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి - పిఠాపురం

రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా నాలుగు రోజులు క్రితం విద్యార్థులకు నిర్వహించిన ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలల్లో ఏకకాలంలో పరీక్షా పత్రాలను విద్యార్థులకు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. మంగళవారం పట్టణంలో ఉన్న శ్రీబాదం మాధవరావు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాడు నేడు పనులు, బాలికల మరుగుదొడ్లు పరిశీలించారు. బాదం మాధవరావు పాఠశాలకు నాడు నేడులో రెండు అదనపు తరగ తులు మంజూరు చేశామని, గత ఏడాది రూ.50 లక్షలతో టాయిలెట్స్, ఆర్వో వాటర్‌ప్లాంట్ ఆధునికీకరణ పనులు చేశారన్నారు. పదో తరగతి విద్యార్థులకు అందించిన ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష పత్రాలను ఆమె పరిశీలించి, విద్యార్థులతో ముచ్చ టించారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశాలను అనుసరించి నాలుగు రోజుల క్రితం విద్యార్థులకు నిర్వ హించిన ఫార్మేటివ్ అసెస్మెంట్-2 పరీక్షలకు సంబంధించి జిల్లాలో అన్ని పాఠశాలల్లో ఏకకాలంలో పరీక్ష పత్రాలు విద్యార్థులకు అందించే చర్యలు తీసుకున్నామన్నారు. ఈ నేపథ్యంలో మొదటిగా నిర్వహించిన తెలుగు, గణితం సబ్జెక్టులకు సంబంధించి అన్ని పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష పత్రాలు అందిం చనున్నట్టు తెలిపారు. మిగిలిన తేదీల్లో జరిగిన పరీక్షా పత్రాలను కూడా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు అందించాలన్నారు. ఈ పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన తరగ తులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆర్‌డీవో బీవీ రమణ, పిఠాపురం కమిషనర్ రామ్మోహన్‌రావు, పాఠశాల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

భూహక్కుతో వివాదాల పరిష్కారం

రైతులకు హక్కు పత్రాలను అందజేస్తున్న ఎంపీ గీత, కలెక్టర్ కృతిక శుక్లా, ఎంఎల్ఎ దొరబాబు

ప్రజాశక్తి - పిఠాపురం

గ్రామాలను భూ వివాదరహితంగా తీర్చిదిద్దేందుకు, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం దోహదం చేస్తుందని ఎంపీ వంగా గీత అన్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకానికి సంబంధించి మంగళవారం పట్టణంలోని రెడ్డి రాజా కళ్యాణ మండపంలో భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కాకినాడ ఎంపి వంగా గీత, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జెసి ఎస్ ఇలాక్కియ, ఎంఎల్‌ఎ పెండెం దొరబాబు, జడ్‌పి వైస్ ఛైర్మన్ బుర్రా అనుబాబు తదితరులు హాజరై రైతులకు భూ హక్కు పత్రాలను అందజేశారు. కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రోవర్లు, డ్రోన్లు వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 121 గ్రామాల్లో సర్వే పూర్తయిందని. ముఖ్యంగా పిఠాపురంలో 55 గ్రామాలకు గాను 48 గ్రామాల్లో సర్వే పూర్తయిందని తెలిపారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు మంగళవారం నుంచి భూ హక్కు పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెల నుంచి గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరగనున్నాయని. రైతులు ఎక్కడకూ తిరగాల్సిన అవసరం లేకుండా గ్రామ స్థాయిలోనే రిజిస్ట్రేషన్లు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా వివరించారు.జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ చట్ట ప్రకారం అన్ని జాగ్రత్తలతో జిల్లాలో సమగ్ర భూ సర్వే నిర్వహిస్తున్నామని, సర్వే పూర్తయిన అనంతరం స్టోన్ ప్లాంటింగ్ చేయనున్నట్లు వెల్లడించారు. భూ హక్కు పత్రాల్లో ఏవైనా సరిచేయాల్సినవి ఉంటే ఎంఆర్ఒ, ఆర్‌డిఒను సంప్రదించవచ్చని, ఎవరూ కంగారుపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎంఎల్‌ఎ పెండెం దొరబాబు మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే పనులకు సంబంధించి పైలెట్ ప్రాజెక్టుగా నవకంద్రవాడ గ్రామంలో నిర్వహించారని, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న జగనన్న భూ హక్కు పత్రాల పంపిణీని జిల్లాలో తొలిసారిగా పిఠాపురం నుంచి ప్రారంభించటంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్‌డిఒ బీవీ రమణ, జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డ్స్ ఏడీ బి.లక్ష్మీనారాయణ, పిఠాపురం ఎంపిపి కన్నాబత్తుల కామేశ్వరరావు, యు.కొత్తపల్లి మండల ఎంపిపి కాలే సుధా, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. **గండేపల్లి** మండలంలో బొర్రంపాలెం, యర్రంపాలెం, ఎన్ టి.రాజాపురం గ్రామాలలో డ్రోన్, రోవర్ను ద్వారా సమగ్ర భూ సర్వే నిర్వహిం చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శాశ్వత భూ హక్కు పాస్ పుస్తకాలను జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్దాపురం ఆర్‌డిఒ సీతారామారావు ఎంపిపి చలగళ్ల దొరబాబు, జడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, సర్పంచ్ పోకల సుబ్బారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖకు వెన్నెముక హోంగార్డ్స్

- ఘనంగా 60 వ ఆవిర్భావ దినోత్సవం

హోం గార్డుల వందనం స్వీకరిస్తున్న ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

పోలీస్ శాఖకు ప్రతిక్షణం వెన్నెముకగా నిలిచేది హెూంగార్డులని, క్రమ శిక్షణతో, నీతి నిజాయితీతో, చిత్తశుద్ధితో విధులు నిర్వహించి అందరికీ మార్గ దర్శకం కావాలని జిల్లా ఎస్‌పి ఎం.రవీంద్రనాథ్ బాబు అన్నారు. కాకినాడ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో హెూంగార్డ్ 60వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు, ఎఎస్‌పి పి శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా హెూమ్ గార్డ్స్ నిర్వహించిన కవాతు తిలకించారు. అనంతరం మర్యాద పూర్వకంగా హెూం గార్డ్స్ నుంచి గౌరవ వందనాన్ని స్వీక రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాకినాడ యూనిట్లో 993 మంది హెూంగార్డులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. కాకినాడలో 386, కోనసీమ జిల్లాలో185, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 66, తూర్పు గోదావరి జిల్లాలో51 హెూంగార్డులు ఉండగా డిప్యూటేషన్ మీద341 మంది హెూంగార్డుల విధులు నిర్వహిస్తున్నారన్నారు. ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరాలు అరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా నిలిచారని ప్రశంసించారు. పోలీస్ శాఖకు ప్రతిష్ట పెంచడానికి కృషి చేస్తున్న హెూం గార్డ్స్ ఎంతటి క్లిష్టమైన బాధ్యతలు అప్పగించిన పనిచేయడానికి ముందుండాలని, ప్రజాసేవే మన కర్తవ్యం అన్న విషయాన్ని ఎల్లవేళలా గుర్తించు కోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటుగా పోలీస్ శాఖ, కానిస్టేబుల్స్ నియామకంలో హెూంగార్డ్స్ 15 శాతం రిజర్వేషన్ (సివిల్ కానిస్టేబుల్స్), 25 శాతం రిజర్వేషన్ (ఏపీఎస్పీ కానిస్టేబుల్స్)తోపాటుగా వయసు సడలింపు కూడా ఇచ్చిందని, హెూంగార్డుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెూంగార్డ్స్ ఎవరైనా చనిపోయిన, ఇతర హెూంగార్డ్స్ ఆర్థికంగా ఆదుకునేందుకు ఒక్కరోజు వేతనాన్ని ఇస్తున్నందుకు సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 2022 సంవత్సరంలో పది మందికి వచ్చిన మెడికల్ బిల్‌లను పదిమందికి అందజేశారు. కార్యక్రమంలో ఎఎస్‌పి బి.సత్యనారాయణ, డిఎస్‌పిలు ఎం.అంబికా ప్రసాద్, ఎం.వెంకటేశ్వరరావు, పి.మురళీకష్ణరెడ్డి, ఎస్‌సి, బి అప్పారావు, ఎస్ రాంబాబు, హెూంగార్డ్స్ ఆర్ఐ పి.వెంకట అప్పారావు, హెడ్ క్వార్టర్స్ ఆర్ఐ విజయ శ్రీహరిరావు, రిజర్వ్ పోలీసు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతిపాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యానికి వచ్చిన 85 మంది రోగులకు లయన్స్ నాయకులు అప్పన విజయ సాత్విక్,రెడ్డి నాయుడు, వైద్యులు కే సంజయ్ కుమార్,శ్వేత, గుడాల వెంకటరత్నం, బి చంద్రమోహన్, ఇంధన ఏసుబాబు పౌష్టికాహారం అందజేశారు.

కార్టూ'నిజం'

నేతల నేత్రాలన్నీ... విలువైన భూములపైనే ఉంటే... ఇక నిఘాలపై ఏం ఉంటుందీ..?

మహోన్నత వ్యక్తి భారతరత్న అంబేద్కర్

ప్రజాశక్తి - యంత్రాంగం

బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు, ముఖ్య కేంద్రాల్లో అధికారులు, ప్రజాప్రతినిదులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి దేశానికి మహోన్నత రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి భారత రత్న అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు.

కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, కలెక్టరేట్ ఎఒ, సిబ్బందితో కలిసి నివాళు లర్పించారు. భారతరత్న అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా దేశ ప్రగతికి మనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించవలసిన బాధ్యత ఉందని అన్నారు. **సిఐటియు ఆధ్వర్యంలో** స్థానిక సినిమా రోడ్ బ్యాంకు పేట సెంటర్‌లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, జిజిహెచ్ ప్రాంగణంలో జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సీనియర్ నాయకుడు అయితా బత్తుల రామేశ్వరరావు, సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, మున్సిపల్ యూనియన్ నాయకులు బంగారు సత్తిబాబు, జలగడుగుల శ్రీనివాస్, భవిరిశెట్టి గురుమూర్తి, యర్రంశెట్టి నాగ బాబు, పొన్న సత్తిబాబు, భవాని, అన్నవరం, జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్. విజయ్ కుమార్, ఎస్.వాసు, జె.శేషు, ఎం.ఏసు, డి. దుర్గా ప్రసాద్, ఎం. రవి, రమ ణమ్మ, వసంత్ పాల్గొన్నారు. **ప్రజా సంఘాల ఆధ్వర్యంలో** స్థానిక కచేరిపేట అంబేద్కర్ విగ్రహం వద్ద, ఇంద్రపాలెం లాకుల వద్ద వున్న అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, కెవిపిఎస్, ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.రాజశేఖర్, దళిత సీనియర్ నాయకులు ఏ. రామేశ్వరావు, మోత కృష్ణ మూర్తి, వైసిపి ఎస్‌సి సెల్ కార్యదర్శి ఎం.డేవిడ్ రాజు, ఐద్వా నాయకులు సిహెచ్. రమణి, సత్య గాయత్రీ నివాళులు అర్పించారు. కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నాయకులు టి. రాజా, ఎం.జి. సూరిబాబు, సిపిఎం నాయకులు సిహెచ్ అజయకుమార్, దినేష్, బూలక్ష్మి పాల్గొన్నారు. **ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో** జగన్నాధపురం స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ బాలికల కళాశాల హాస్టల్‌లో ఎస్ఎఫ్ఐ కళాశాల కమిటీ కార్యదర్శి శ్రావణి అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి టి.రాజా, నగర కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హాస్టల్ కమిటీ సభ్యులు శ్రీలక్ష్మి, దివ్య, మంగ, సమ్మక్క, సంధ్య పాల్గొన్నారు. **జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో** కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు, మోకా ఆనంద్ సాగర్, పేరాబత్తుల రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు నివాళులర్పించారు. కాకినాడ పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొల్లాబత్తుల అప్పారావు, మల్లిపూడి వీరు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు సికోటి అప్పలకొండ, పలివల రవి అనంత కుమార్, బంగారు సత్యనారాయణ, అంబటి చిన్న, ఎంఏ తాజుద్దీన్ తదితరుల పాల్గొన్నారు. **కాకినాడ కార్పొరేషన్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు, అడిషనల్ ఎఎస్‌పిలు పి.శ్రీని వాస్, బి సత్యనారాయణ, డిఎస్‌పిలు అంబికా ప్రసాద్, ఎం వెంకటేశ్వరరావు, పి.మురళీకృష్ణారెడ్డి ఇతర అధికారులు నివాళులర్పించారు. **పెద్దాపురం** మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్,జడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఆగ్రో డైరెక్టర్ సయ్యద్ కరీం జానీ, ఎస్ఐ టి శివకుమార్ నివాళులర్పించారు. మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం నాయకులు సిరపరపు శ్రీనివాస్, కూనిరెడ్డి అప్పన్న, గడిగట్ల సత్తిబాబు,హనుమంతు, ఆర్ వీర్రాజు, డి.సత్య నారాయణ, ఎన్ నరసింహమూర్తి, మహాపాతిన రాంబాబు నివాళు లర్పించారు. **స్థానిక పట్టాభి అగ్రో ఫుడ్స్ పరిశ్రమ వద్ద** సిఐటియు నాయకులు డి క్రాంతి కుమార్ బేదంపూడి పెదబాబు,దేవా బత్తుల రమేష్,కొమ్ము వరప్రసాద్,పెంకె శ్రీను,కందా శివ, పట్టాభి కార్మికులు నివాళులర్పించారు **తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో** టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, గుమ్మళ్ల రామకృష్ణ, నూనె రామారావు,తూతిక రాజు, రంది సత్యనారాయణ నివాళు లర్పించారు. **సామర్లకోట రూరల్,** మండల పరిధి, సామర్లకోట పట్టణంలో రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దవులూరి సుబ్బారావు ఆధ్వర్యంలో 4, 13వ వార్డులైన బ్రౌన్ పేట, బలుసులపేటలో వార్డు కౌన్సిలర్ లు పిట్టా సత్య నారాయణ, నేతల హరిబాబు ఆధ్వర్యంలో నివాళులర్పించారు మున్సి పల్ కార్యాలయంలో కమీషనర్ నయీం అహ్మద్ ఆధ్వర్యంలో, పెన్షన్ లైన్‌లో కౌన్సిలర్ కానేటి రాజేశ్వరి నివాళులర్పించారు. **పిఠాపురం:** మండలంలోని మల్లం గ్రామాల్లో పలు ప్రజా ,కార్మిక, దళిత సంఘల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ దాట్ల సూరిబాబు అంబేద్కర్ యువజన, కూలి సంఘం నాయకులు కాలదారి లచ్చిబాబు, నడిపెల్లి వెంకట్రావు, దుర్గాడ సత్తిబాబు,పల్లి సత్యం, బూరా చిరంజీవి,కెవిపిఎస్ జిల్లా నాయకులు కె సింహాచలం నివాళు లర్పించారు. స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో ఎపి మాలమహానాడు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు దారా వెంకట్రావు అధ్యక్షతన మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గుబ్బల రాజు, కపానందం, సత్తిబాబు, సూరిబాబు, రాజు, సింహాచలం నివాళులర్పించారు. ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ వి.కేశవరావు, లెక్చలర్లు రామారావు, సుందరయ్య, బాలాజీ, శారద, కాశీ విశ్వనాథం, విద్యార్థులు నివాళులర్పించారు. కందరాడలో నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్, కందరాడ ఎంపీటీసీ పిల్లా సునీత, దినేష్, సూర్య ప్రకాష్, లచ్చారావు నివాళులర్పించారు. స్థానిక నిండూరి ప్రసాదరావు భవనంలో కోనేటి రాజు ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు కె.విశ్వనాథం, కె.నాగేశ్వర రావు, ఎన్.సూర్యనారాయణ, కె.మణి, గోంపాలకష్ణ, రాంబాబు, సతీష్, శ్రీను, సత్తిబాబు, సత్యనారాయణ, సోమరాజులు నివాళులర్పించారు.

కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా జెసి ఇలక్కియ

కాకినాడ సిపిఎం కార్యాలయం వద్ద నివాళులర్పిస్తున్ననాయకులు

రౌతులపూడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గంటి మల్ల రాజ్యలక్ష్మి వైస్ ఎంపిపి సూరెడ్డి తిరుమల రాయులు, డిసిసిబి డైరెక్టర్ పులి మధు తదితరులు ఆధ్వర్యంలో ఎంపీడీవో గోవిందు సర్పంచులు పులుగు ఏసుబాబు ఎంపీటీసీ గాది రాజబాబు సచివాలయ సిబ్బంది నివాళులర్పించారు. **కాజులూరులో** ఎంపీపీ మాత భారతి మురళి, జడ్‌పిటిసి వనుము వెంకట సుబ్బారావు, సర్పంచ్‌లు గుంటూరు అప్పారావు, నెల్లి బ్రహ్మాజీ పోతు గనిరాజు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. **తాళ్లరేవు** ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ రాయుడు సునీత, జడ్పిటిసి సాగర్, వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్రప్రసాద్, ఎంపీ డీవో అనుపమ, ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, కాశి రవీంద్ర, జక్కల ప్రసాద్ బాబు, రాయుడు గంగాధర్, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని నిడసన మెట్ట శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అంగర పోలీసులు అరెస్టు చేశారు. శివ వివరాలను మంగళవారం వెల్లడించారు. ఈ నెల 5న నిడసనమెట్ట శివారు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రాయవరం మండలం సోమేశ్వరానికి చెందిన దొంతంశెట్టి పోసియ్య, దొంతంశెట్టి శ్రీనివాస్, మండపేట మండలం మారేడుబాకకు చెందిన చోడి నాగరాజు, కడియపులంకకు చెందిన ఉలి శ్రీనివాస్‌లను అరెస్టు చేశామని తెలిపారు. మరికొందరు పరారయ్యారన్నారు. నిందితుల నుంచి రూ.19,650 నగదును, 5 సెల్ ఫోన్లు, 5 బైకులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.

చెట్టు నరికివేతపై కేసు నమోదు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఎలాంటి అనుమతులు లేకుండా దేవస్థానం చెట్టు నరికివేతపై సోమవారం అంగర పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పడమర ఖండ్రిక శ్రీ ఖణ్ణలింగేశ్వర స్వామి ఆలయ పరిధిలోని చండ్ర చెట్టును అనుమతి లేకుండా పసుపులేటి వీరభద్రరావు చెప్పడంతో కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన కుడుపూడి సత్యనారాయణ నరికి వేశారు. నరికిన చెట్టు భాగాలను తన ట్రాక్టర్ పై చల్లాఖాతర ధనరాజు తరలించారు. దీనిపై ఇఓ రామలింగం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

కళ్యాణ మండపం స్థలం కబ్జా అవాస్తవం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామంలోని కాపు కళ్యాణ మండపానికి సంబంధించిన భూమిని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు కబ్జా చేశారని వేగుళ్ల లీలాకృష్ణ చేసిన ఆరోపణలు అవాస్తవమని కాపు సంఘం నాయకులు అన్నారు. ద్రాక్షారామంలోని కళ్యాణ మండపం స్థలంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాగాపు అమ్మిరాజు మాట్లాడారు. వాస్తవాలు తెలుసుకోకుండా లీలాకృష్ణ ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు. కాపు వన సమారాధనలో కళ్యాణ మండపం నిర్మాణానికి తాను ఎప్పుడూ సిద్ధమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. వాస్తు సరిగా లేకపోవడంతో మండపం నిర్మాణం ఆలస్యమైందన్నారు. సర్పంచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ కాపులు సొంత వ్యవహారాల్లో లీలాకృష్ణ జోక్యం చేసుకుంటే ఊరుకోబోమన్నారు. ఆరోపణలు వెనక్కి తీసుకోకుండా ఉంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సర్పంచ్ అనిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ లీలాకృష్ణ ఆరోపణలు అవాస్తవమని అతను క్షమాపణ చెప్పకుంటే వచ్చే ఎన్నికల్లో తిరగనివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాపు నాయకులు చింతపల్లి వీరభద్రరావు, రాపూరి సుబ్రహ్మణ్యం, జెడ్‌పిటిసి సభ్యులు మేర్నీడి వెంకటేశ్వరరావు, అన్నయ్యపేట సర్పంచ్ పెమిరెడ్డి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

బిసిల సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -ముమ్మిడివరం

విజయవాడలో జరిగే బిసిల సభను జయప్రదం చేయాలని వైసిపి పట్టణ అధ్యక్షులు బొంతు సత్యశ్రీనివాస్ కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీకి బిసిలే వెన్నుముక అన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాల్గొనే ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి అప్పారావు, వైస్ చైర్మన్ రెడ్డి హేమసుందరి, శ్రీమన్నారాయణ కౌన్సిలర్లు గంజా శ్రీను, డాక్టర్ పాణి రాంబాబు, కాద్రేటీలు త్రిమూర్తులు, వైసిపి పట్టణ బిసి సెల్ నాయకులు ఎస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

1.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లాలో మంగళవారం సాయంత్రం నాటికి 1,36,471 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని జెసి ఎన్.తేజ్‌భరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖరీఫ్‌లో 3.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకూ 26,416 మంది రైతుల నుంచి ధాన్యం సేకరించామని తెలిపారు. రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.33.33 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోగా డబ్బులు చెల్లిస్తున్నామని తెలిపారు. ధాన్యంలో తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. గన్నీ బ్యాగ్స్ వినియోగ ఛార్జీలు రూ.3.39, హమాలీ ఛార్జీలు క్వింటాకు రూ.22, రవాణా ఛార్జీలు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. కొనుగోలులో ఏమైనా సందేహాలుంటే జిల్లా కార్యాలయం 8309487151, లేదా 08832940788 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ధాన్యం కొనుగోలులో ఆర్‌డిఒ కృషి అభినందనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

ధాన్యం కొనుగోలులో ఆర్‌డిఒ ముక్కంటి కృషి అభినందనీయమని గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. మంగళవారం కొత్తపేట రెవెన్యూ కార్యాలయంలో ఈ మేరకు ఆర్‌డిఒను అభినందించి జ్ఞాపికను బహూకరించారు. సారా పంటను రైతుల నుంచి గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి సొమ్ము రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని రాంబాబు తెలిపారు. ఆర్‌డిఒ కృషి తోనే ఇది సాధ్యమైందన్నారు. అలాగే తహశీల్దార్ జి.లక్ష్మీపతి, ఎఒ లక్ష్మీలావణ్య, డిటి జానకిరామయ్య, ఆర్‌బికేల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా రక్షణ చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఇంటర్నల్ కమిటీ సెల్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మహిళా రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సుకు న్యాయవాది జి.సునీల్‌కుమార్, ఎ.దుర్గాదేవి ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. విద్యార్థులకు ఆయా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వరూప, డాక్టర్ కృష్ణవేణి, డీన్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, డాక్టర్ జి.వెంకటేష్, వివిధ విభాగాల అధిపతులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నాడు-నేడుతో పాఠశాలల అభివృద్ధి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నాడు-నేడు పథకం ద్వారా రూ.25.59 కోట్ల ఖర్చుతో వివిధ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. ఈ పనుల ప్రగతిపై ఆయన ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం సాయంత్రం సమీక్షించారు. కాకినాడలో 49 పాఠశాలల్లో 61 తరగతి గదుల్లో వివిధ అభివృద్ధి పనులు మంజూరైనట్లు కమిషనర్ చెప్పారు. మంజూరైన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం రూ.4కోట్లు రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేసిందన్నారు. విడుదలైన నిధులతో ప్రతిపాదిత పనులను 15 రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్ఇ పి.సత్యకుమారి, స్మార్ట్‌సిటీ ఎస్ఇ పి.వెంకటరావు, పలువురు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

హాస్టళ్లను సందర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్

ప్రజాశక్తి - కాకినాడ

-ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సి.హెచ్.విజయప్రతాపరెడ్డి, సభ్యులు జె.కృష్ణకిరణ్ మంగళవారం కాకినాడ జగన్నాథపురంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహం నెం-1, ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతిగృహం, ప్రభుత్వ ఎస్‌సి వసతి గృహాలను సందర్శించారు. అనంతరం ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం నెం-1 ప్రాంగణంలో ఈ మూడు హాస్టళ్ల విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. మెనూ, ఇతర సౌకర్యాలు, సమస్యలపై విద్యార్థినులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసు కుంటూ చక్కగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని విద్యార్థులకు సూచించారు.

పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలి

రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు

ప్రజాశక్తి - కాకినాడ

యూనివర్శిటీల్లో పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు ఆదేశించారు. జెఎన్‌టియుకెలో చేపడుతున్న కార్యాక్రమాలపై విసి కాన్ఫరెన్స్ హాల్లో విసి జివిఆర్.ప్రసాదరాజు, యూనివర్శిటీ డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్‌తో ఆయన మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జెఎన్‌టియుకె పరిధిలోని అనుబంధ కళాశాలలు గుర్తింపు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనుబంధ కళాశాలల నుంచి పెండింగ్ బకాయిల వసూలుపై అధికారులను అభినందించారు. నూతన జాతీయ విధానానికి అనుగుణంగా 2023-24లో మరింత పకడ్బందీగా యుజి, పిజి కోర్సుల పాఠ్య ప్రణాళికను రూపొందించాలన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలతో చేసుకున్న ఒప్పందాలను అనుసరించి కోర్సులను మరింత బలోపేతం చేయాలన్నారు. ఇక్కడి నుంచే కాకుండా విదేశీ విశ్వవిద్యాలయాల నుంచి కూడా విద్యార్థులు జెఎన్‌టియుకెలో చేరేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షల విభాగంలోని స్పాట్ ఎవాల్యుయేషన్ మోనిటరింగ్ సిస్టము, పిహెచ్‌డి ఆన్‌లైన్ ట్రాకింగ్ సిస్టమ్‌ను మరింత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వీయ ప్రాజెక్టు, కన్సల్టెన్సీ వ్యవస్థలను మరింత బలోపేతం చేసుకుని ఆర్థిక అవరోధాలను అధిగమించాలన్నారు. యూనివర్శిటీ, నరసారావుపేటలోని యుసిఇఎన్ కళాశాలలో చేపడుతున్న భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం అలూమినీ ఆడిటోరియంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం పలు విభాగాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ కెవి.రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, జెఎన్‌టియుజివి రిజిస్ట్రార్ జి.స్వామినాయుడు, ఒఎస్‌డి డి.కోటేశ్వరరావు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు

క్విజ్ పోటీలతో ప్రతిభ వెలికితీత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యార్థులో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఉపయోగపడతాయని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. మంగళవారం ఆనం కళాకేంద్రంలో రిలయన్స్ ఫౌండర్ చైర్మన్ ధీరుబాయ్ అంబానీ జయంతి సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. దీనికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిభను చాటుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. 10 ఏళ్లుగా ఈ పోటీలను నిర్వహిస్తున్న రిలయన్స్ యాజమాన్యాన్ని అభినందించారు. పోటీ సమాజంలో ప్రతి విద్యార్థి జనరల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకోవాలన్నారు. సబ్జెక్టులు వారీ ఆయా శాస్త్రాలను తెలుసుకునేందుకు పుస్తక పఠనం ఎంతో అవసరమన్నారు. జిల్లాలోని 160 ఉన్నత పాఠశాలల నుంచి 640 విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు డిఇఒ ఎస్.అబ్రహం బహుమతులు అందించారు. మండపేటలకు చెందిన గౌతమి మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.నీహారిక, టి.హరీష్ విజేతలుగా నిలిచారు. వీరికి రూ.32 వేల విలువైన రెండు ల్యాప్‌ట్యాప్‌లను అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన కాతేరు జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు టి.విజయ్, జి.నవీన్‌లకు రెండు ట్యాబ్‌లను అందించారు. తతీయ స్థానంలో నిలిచిన 8 మంది విద్యార్థులకు సైకిళ్లను, జనరల్ నాలెడ్జిలో ప్రతిభ చూపిన 50 మందికి వాటర్ బాటిల్స్, మొత్తం క్విజ్ పోటీలో పాల్గొన్న 640 మంది విద్యార్థులకు ఎగ్జామినేషన్ ప్యాడ్స్, సర్టిఫికెట్స్ అందించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు రవాణా ఛార్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ సంస్థ ప్రతినిధులు హెచ్‌ఆర్ హెడ్ వి.శ్రీనివాసరావు, సిఎస్ఆర్ హెడ్ పి.సుబ్రహ్మణ్యం, ఉద్యోగులు ఐ.సత్యశ్రీనివాస్, పి.వెంకట్రావు, ఎం.శ్రీనివాసరావు, ఎ.కృష్ణారావు, ఎస్.కృష్ణమూర్తి, ఎమ్‌డి హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

భవిష్యత్తు అంతా కంప్యూటర్ మయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

భవిష్యత్తు అంతా కంప్యూటర్‌పైనే ఆధారపడి ఉంటుందని అశ్వ ఇన్ఫో సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.అవినాష్‌బాబు అన్నారు. సోమవారం ఎస్‌కెవిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ విభాగం, అశ్వ ఇన్ఫోసిస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త నిర్వహణలో వర్క్ షాప్ నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి విద్యార్థులు, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వర్క్‌షాపునకు అవినాష్‌బాబు గౌరవ అతిథిగా హాజరై మాట్లాడారు. ఆధునికతలో భాగంగా ప్రపంచం మరింత వేగవంతంగా మారుతుందన్నారు. దానికి తగ్గట్టుగా కోర్సుల్లో కూడా అనేక మార్పులు వస్తున్నాయని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు మాట్లాడుతూ మారుతున్న సమాజానికి తగ్గట్టుగా విద్యార్థులు కూడా అందుకు అనువైన కంప్యూటర్ కోర్సుల్లో పరిజ్ఞానం సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ శాఖాధిపతి కె.శారద మాట్లాడుతూ త్వరలోనే విద్యార్థులకు ఉపయోగకరమైన సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభిస్తామన్నారు. కంప్యూటర్ రిసోర్స్ పర్సన్ వి.విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులకు టెక్నాలజీ పరంగా వస్తున్న మార్పులుపై పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గొల్ల శరత్‌బాబు, జివి.రమణ, కెవి.రాజేష్ తదిరులు పాల్గొన్నారు. కెబిఆర్ అంబేద్కర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

హ్యాండ్ బాల్ విజేత గుంటూరు

ముగిసిన బాలికల హ్యాండ్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు

ప్రజాశక్తి - సామర్లకోట

కాకినాడ జిల్లా సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో రెండు రోజులుగా నిర్వహించిన బాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో గుంటూరు జట్టు విజయం సాధించింది. క్యాంపు ఫైర్, నృత్యాలతో క్రీడాకారులు ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఫైనల్స్‌లో నంధ్యాల, గుంటూరు జిల్లాల జట్లు పోటీ పడ్డాయి. నంధ్యాలపై 5 పాయింట్ల తేడాతో గుంటూరు జట్టు విజయం సాధించింది. ద్వితీయ స్థానంలో నంద్యాల, తృతీయ స్థానంలో నెల్లూరు, నాల్గవ స్థానంలో పశ్చిమగోదావరి జిల్లాల జట్లు నిలిచాయి. విజేతలకు ముఖ్యఅతిథులు ఎపి ఒలింపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె.పద్మనాభం, రాష్ట్ర హ్యాండ్‌బాల్ కార్యదర్శి ఆంజనేయులు, మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, వైస్‌చైర్మన్ గోకిన సుమిత్రదేవి, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ బహుమతులను అందజేశారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు సోమవారం రాత్రి క్యాంప్ ఫైర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు దవులూరి సుబ్బారావు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ పాలిక కుసుమ చంటిబాబు, కో ఆప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్, పీడీ సునీల్ దేశాయి, టివిఎస్.రంగారావు, ఎండివి.ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి.లక్ష్మణరావు, అన్ని జిల్లాలకు చెందిన పిఇటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ట్రోఫీతో గుంటూరు జట్టు

'ఉపాధి' పనులను సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - గండేపల్లి

ఉపాధి పనులను సక్రమంగా నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. మండలంలో 18 పంచాయతీల్లో జరిగిన ఎన్‌ఆర్‌ఇజిస్‌కు సంబంధించిన పనుల సామాజిక తనిఖీలపై సమావేశాన్ని నిర్వహించారు. దానిలో భాగంగా ఎంపిపి సిహెచ్. దొరబాబు, ఎంపిడిఒ రామన్, పీడీ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీఒ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంబుడ్స్‌మెన్ ఎం.జ్యోతి హాజరయ్యారు. ప్రతి గ్రామానికి సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లు చేసిన పనులు, చేయాల్సిన పనులను వివరించారు. మండలంలో ఎక్కువగా నాటిన మొక్కలను సరైన రీతిలో పెంచాలని పీడీ అడపా వెంకటలక్ష్మి సూచించారు. ప్రతి ఒక్కరూ సక్రమంగా విధులు నిర్వహించాలని ఎపిఒ గంగాభవాని, ఎన్‌ఆర్జిఎస్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. మండలంలో రూ.27 కోట్ల విలువైన పనులు జరిగాయని, సుమారు రూ.45 వేలకు పైగా రికవరీ చేశామన్నారు. అప్రమత్తంగా పనిచేసి ఉపాధి కూలీలకు హాజరు తదితర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాలంటీర్లుగా పనిచేసే వారు వారానికి మూడు రోజులు మాత్రమే ఉపాధి పనికి రావాలన్నారు. అంతకంటే ఎక్కువ రోజులు వస్తే పనులు ఇవ్వబోమన్నారు. ఎర్రంపాలెంలో ఇద్దరు పేర్లు కలిసి ఉండడంతో ఒకరికి రావాల్సిన డబ్బులుమరొకరికి ఇవ్వడంపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఆ మొత్తాన్ని రికవరీ చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఎపిఒ గంగాభవాని, పిఆర్‌జె ఇ.శ్రీనివాస్ సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పోతుల శిరీష, తరంగణి, ఎన్‌ఆర్‌ఈఎస్ ఈసీ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పైడా కళాశాలలో ఉత్సాహంగా ఆక్వాటెరేన్

ప్రజాశక్తి - తాళ్లరేవు

పైడా కళాశాలలో ఆక్వాటెరేన్ 2కె22 కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. పటవల పైడా విద్యా సంస్థలో రెండు రోజులపాటు పైడా విద్యా సంస్థలు, మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా పైడా విద్యాసంస్థల సెక్రటరీ నిత్యశ్రీరామ్ మాట్లాడుతూ కళాశాలతో పాటు రెండు జిల్లాల్లోని సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఈ ఆక్వాటెరన్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న రైతాంగంతో విద్యార్థులు చర్చించనున్నట్లు పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల రైతులకు చేపలు రొయ్యల సాగుపై అవగాహన కల్పించేందుకు, వివిధ శాస్త్రవేత్తల ద్వారా సాగులో మెలకువలు తెలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీంట్లో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు హెచ్‌ఒడి సతీష్ అవగాహన కల్పించారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల చేపలు, రొయ్యలు వంటకాలు ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. రొయ్యలు, చేపల పెంపకం, ఉపయోగించే ఫీడ్, యాంటీబయోటిక్స్ లేకుండా ప్రోబయోటిక్స్ ఉపయోగం అవగాహన కల్పిస్తూ ఏర్పాటుచేసిన ప్రదర్శన అందరినీ ఆకర్షించాయి. ఈ ప్రదర్శనను పైడా కళాశాల కరెస్పాండెంట్ పైడా శ్రీరామ్, సెక్రటరీ నిత్య శ్రీరామ్, పైడా కళాశాల డీన్ వీరభద్రరావు, ఫిషరీస్ హెచ్‌ఒడి. సతీష్ సందర్శించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిలీ వైద్యులపై చర్యలు తప్పవు : కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో నకిలీ వైద్యులు, నకలీ వైద్య ధవ పత్రాలతో ఆసుపత్రులను నిర్వహించే వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల నకిలీ డాక్టర్ సర్టిఫికెట్ ద్వారా ఆసుపత్రి నిర్వహించి, వైద్యం చేస్తూ ఒకరి మరణానికి కారణం అయిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యిందన్నారు. ఈ మేరకు జిల్లాలో తనికీలను ముమ్మరం చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో నకిలీ వైద్య సేవలు అందించే ఆసుపత్రులు నిర్వహించే వారి వివరాలు సమగ్రంగా సేకరించడం కోసం క్షేత్ర స్థాయిలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యాలతో, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అటువంటి వారి విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం జిల్లాలో నాలుగు బృందాలను ఏర్పాటు చేశామని, అవసరం అయితే మరిన్ని బందాల ఏర్పాటుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నివేదిక అందించాలన్నారు. ఈ బందాల్లో వైద్య, ఆరోగ్య శాఖ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థ తరపున ఒకరు సభ్యులుగా ఉంటారన్నారు. తనిఖీలు క్షేత్ర స్థాయిలో చేపట్టే సందర్భంలో చెక్ లిస్ట్ రూపొందించడం కీలకమన్నారు. జిల్లాలో గత 5, 6 సంవత్సరాల్లో ఏర్పాటు చేసిన ఆసుపత్రుల్లో తనిఖీ చేపట్టి, తదుపరి మిగిలిన ఆసుపత్రుల రికార్డులను సమగ్రంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. ప్రతి ఆసుపత్రి ప్రభుత్వ నింధనలకు లోబడి ఐదేళ్లకోసారి రెన్యువల్ చేయించుకోవాలన్నారు. రెన్యూవల్ కోసం పెండింగ్‌లో ఉన్న వాటిని పరిశీలించాలన్నారు. జిల్లా స్థాయి కమిటీలో డిఎంఅండ్‌హెచ్ఒ కె.వెంకటేశ్వరరావు, ఐఎంఎ సభ్యులు ఎస్.గురుప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ, స్వచ్ఛంద సంస్థ తరపున జక్కంపూడి విజయలక్ష్మి ఉంటారన్నారు. కేసుల నమోదుపై పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఒ, ఐఎంఎ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 4TH ADDL. DISTRIC & SESSIONS JUDGE : KAKINADA

A.S. No. 97/2019

Between:
VAKADA NAGA LAKSHMI ...Appellan
and
S. ANUPAMA & OTHERS ...Respondents

Respondents:
R2) GANTASALA PARVATHAMMA
W/o. Satyanarayana Murthy,
D.No. 16-23-34, Dairy Farm Cente
Sambamurthy Nagar, Kakinada.
R3) KADIMISETTI VENKATESWARA RA
S/o. Someswara Rao,
D.No. 16-23-31, Dairy Farm Cente
Sambamurthy Nagar, Kakinada.

పై నెంబరు అప్పీలులో మీకు కోర్టువార ఎన్నిసార్లు నోటీసులు జారీచేసినప్పటికీ మీర తీసుకునియుండలేదు. కావున మీ హాజర నిమిత్తం కోర్టువారు **ది. 27-12-2022** తేదీనాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీర స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కా హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడ తెలుపుకొనవచ్చును. లేని ఎడల మీక ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి వీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్
అప్పిలెంట్ తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ
ది.06-12-2022 సెల్: 9849170270

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా క్లయింట్లు **1. శ్రీమతి సింహాద్రి శ్రీదేవి,** W/o. లేటు సత్యనారాయణమూర్తి, **2. సింహాద్రి మణికంఠ స్వామి,** S/o. లేటు సత్యనారాయణ మూర్తి, **3. సింహాద్రి నాగేంద్రబాబు,** S/o. లేటు సత్యనారాయణ మూర్తి, R/o. చిన్నాయిగూడెం, దేవరపల్లి మండలం నివసిస్తున్న నా క్లయింట్లు యొక్క ఒరిజినల్ దస్తావేజులు **1. డాక్యుమెంటు నెం. 2028/2009,** Dt. 24-6-2009, R.S. No. 589, Ac. 10.81 తాలూకు విక్రయ అగ్రిమెంటుతో కూడిన GPA దస్తావేజు, **2. డాక్యుమెంటు నెం. 1711/2010,** Dt. 21-4-2010, R.S. No. 589/1 లో Ac. 5.00 తాలూకు విక్రయ దస్తావేజు, **3. డాక్యుమెంటు నెం. 1712/2010,** Dt. 21-4-2010, R.S. No. 589/1 లో Ac. 5.81 cents విక్రయ దస్తావేజు వెరశి పై మూడు ఒరిజినల్ దస్తావేజులు పై వారులు ముగ్గురు ది. 28-11-2022వ తేదీన చిన్నాయిగూడెం నుండి దేవరపల్లి బ్యాంకు పనిపై ఆటోలో వెళ్ళగా ఆటో దిగి చూసుకోగా సదరు డాక్యుమెంట్స్ కవరు కనబడలేదు. నా క్లయింట్లు ముగ్గురు మరియు ఆటో డ్రైవర్ కలసి వెతికినాను. కనిపించి యుండలేదు. కావునా సదరు కవరు దొరికినవారు ఈక్రింది అడ్రస్సుకు తెలియపర్చ వలసిందిగా కోరుచున్నాను.

టి.ప్రభాకరరావు, B.A., B.L.,
అడ్వకేట్, కొవ్వూరు
సెల్: 98487 29919

మహారాజశ్రీ తూ॥గో॥జిల్లా పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెం. 15/2022

బిట్వీన్:
తాడ్డి సోమరాజు ...పిటీషనర్
అండ్
బండారు ముత్యాలమ్మ వగైరాలు ...రెస్పాండెంట్లు

రెస్పాండెంట్లు:
R-1: బండారు ముత్యాలమ్మ, భర్త: వెంకట సుబ్బారావు, వయస్సు 48 సం॥లు, బిజినెస్, పేటపల్లెం, మొగల్తూరు మండలం.
R-2: కందాల పెద్దిరాజు, తండ్రి: వెంకట ముత్యం, వయస్సు 65 సం॥లు, గొల్లగూడెం, మొగల్తూరు మండలం.
R-3: చెన్నశెట్టి సత్యవతి, భర్త: నాగేశ్వరరావు, వయస్సు 56 సం॥లు, మహదేవపట్నం గ్రామం, ఉండి మండలం.
R-4: జంపన లక్ష్మి, భర్త: సూర్యం, వయస్సు 50 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-5: అంగర ధనమ్మ, భర్త: సత్యనారాయణ, వయస్సు 45 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-6: పిన్నంరాజు కుమారి, భర్త: ప్రసాద్ రాజు, వయస్సు 50 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-7: పిన్నమరాజు బలరామరాజు, తండ్రి: వెంకటరామరాజు, వయస్సు 65 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-8: వెగన్న కృష్ణ వేణి, భర్త: సూర్యనారాయణ రాజు, వయస్సు 65 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-9: చేబోలు పార్వతి, భర్త: సత్తిబాబు, వయస్సు 40 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-10: దూళ్ళ కుమారి, భర్త: వీరాస్వామి, వయస్సు 50 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-11: చిట్టిబొమ్మల లక్ష్మి, భర్త: శ్రీను, వయస్సు 42 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-12: నిమ్మల విజయ, భర్త: మహంకాళి, వయస్సు 47 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-13: నిమ్మల వరలక్ష్మి, భర్త: రాంబాబు, వయస్సు 42 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-14: చింతలపాటి హైమావతి, భర్త: సత్యనారాయణ, వయస్సు 60 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-15: బందుల ప్రసన్న, భర్త: రామకృష్ణ, వయస్సు 45 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-16: ఆరేటి భవాని, భర్త: వేణు గోపాలరావు, వయస్సు 55 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-17: మిద్దే మంగ, భర్త: పుల్లయ్య, వయస్సు 30 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-18: బొల్ల కుమారి, భర్త: సీతారామయ్య, వయస్సు 50 సం॥లు, దుంపగడప గ్రామం, ఆకివీడు మండలం.
R-19: జంపన సీతారామరాజు, తండ్రి: సత్తిరాజు, వయస్సు 60 సం॥లు, కైకలూరు గ్రామం, కైకలూరు మండలం.
R-20: ది అఫీషియల్ రిసీవర్, రాజమహేంద్రవరం.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పిటీషనరుగా ఇన్సాల్వెంటుగా డిక్లేరు చేయమని 20వ రెస్పాండెంటు ద్వారా పిటీషను 'బి' షెడ్యూలు ఆస్తి ప్రాఫిట్స్‌ని 1 టు 19 రెస్పాండెంట్స్‌కి పంచమని పైకోర్టు నందు ఇన్సాల్వెంటు పిటీషను దాఖలు చేసియున్నాడు. కావున మీకు గాని ఇంకా ఎవరికైనా గాని ఆక్షేపణలు ఉన్న ఎడల **ది.23-12-2022వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయితూ మీరు స్వయంగా గాని, మీ తరుపు న్యాయవాదితో గాని పై కోర్టు నందు హాజర అయ్యి మీ వాదనను తెలుపుకోవలెను.** లేని ఎడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

పెద్దాపురం, **అత్తిలి ప్రభుజీ**
06-12-2022. అడ్వకేట్, పెద్దాపురం.

లింకు డాక్యుమెంట్ పోయినది

శీరం సూర్యకుమారి, భర్త: మధుసూదన రావు, బురుగుంట చెరువు వద్ద, మండపేట, కోనసీమ జిల్లా అను వారు వారి ఆస్తి తాలూకా **దస్తావేజు నెం. 1176/2008ను** జిరాక్సు తీసుకొనుటకు కలువ పువ్వు సెంటర్‌కు మోటారు సైకిల్‌పై వెళ్తున్న సమయంలో దారి మధ్యలో పోగొట్టుకున్నాను. కావున పై దస్తావేజు ఎవరికైనా దొరికినచో పై అడ్రసు నందు గాని **సెల్ నెం. 90593 55554** నెంబరుకు గాని తెలియజపరచగలరు.

పాస్‌పోర్టు పోయినది

కొండేపూడి చిలకమ్మ, భర్త: కొండేపూడి భవాని ప్రసాద్, ఇం.నం. 5-111/1, అంబేద్కర్ కాలనీ, హరిజనపేట, ఉండ్రాజవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, కాల్దారి గ్రామ కాపురస్తులు, నా తాలూకు ఒరిజినల్ పాస్‌పోర్ట్ నం. **G0822664ను** గలది నవంబర్ నెలలో కాల్దారి నుండి ఉండ్రాజవరం వెళుతుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్సుకు అందించగలరు.

కొండేపూడి చిలకమ్మ
భర్త: కొండేపూడి భవాని ప్రసాద్,
ఇం.నం.5-111/1, అంబేద్కర్ కాలనీ,
హరిజనపేట, కాల్దారి,
ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా.
పిన్: 534 329. సెల్ 99895 20956

మహారాజశ్రీ రామచంద్రపురం అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 14/2021

బిట్వీన్:
కొత్తపల్లి పనసరామన్న చౌదిరి, తండ్రి: వెంకటరావు, వయస్సు 50 సం॥లు, డో.నెం. 2-105, పాణింగపల్లి, కె.గంగవరం మండలం. ...వాది
అండ్
రెడ్డి రాంబాబు, తండ్రి: రెడ్డి సూర్యారావు, వయస్సు 47 సం॥లు, డో.నెం. 6-67, రాయిచెరువు, R/o. బాపనయ్య చెరువు, వెంకటాయపాలెం, రామచంద్రాపురం మండలం. ...ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేస్తున్నందున గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రతివాది **ది.28-12-2022న ఉదయం గం॥ 10:30 ని॥లకు, స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకొనవలయును.** లేనిచో వారి పరోక్షమున తీర్మానించబడును.

రామచంద్రపురం, **అల్లం గనిరాజు**
01-12-22. అడ్వకేట్, రామచంద్రపురం.

ప్రకటన
మహారాజశ్రీ మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A.No. 380/2021 in O.S.No. 376/2021

Between:
Pamarthi Chandralekha and another ...Petitioners
And
Murari Vijayalakshmi and 7 others ...Respondents

Respondent No.3:
Puli Dhanlakshmi, W/o. Ram Babu,
R/o Flat No.D4, D.No.74-11-3/15,
Karthikeya Enclave, Prakash Nagar, Raja Mahendravaram, East Godavari District.

పై I.A.No. 380/2021 in O.S.No. 376/2021 లో Petitioners అయిన Pamarthi Chandralekha మరియు ఆమె కుమారుడు అయిన Pamarthi Ashok, పై నెంబరు Petition లో Respondents అయిన Murari Vijayalakshmi మరియు 7 ఇతరుల పై Temporary Injunction నిమిత్తం Petition దాఖలు చేసినారు. సదరు పై నెంబరు I.A లో మీరు మూడవ రెస్పాండెంట్ Puli Dhanlakshmi, W/o Ram Babu గార్కి నోటీసులు ఎన్ని పర్యాయములు పంపించిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా పై I.A.No. 380/2021 in O.S.No. 376/2021 లో మీకు నోటీసు జారీ చేయటం అయినది. కావున సదరు పై నెంబరు I.A పై ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల ది.27-12-2022వ తేదీన ఉదయం 10-30 గంటలకు పై శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదాతేదీ:27-12-2022

ఇట్లు
M.Suresh Babu
Advocate For Petitioners
Machilipatnam

ప్రకటన
మహారాజశ్రీ మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No. 376/2021

Between:
Pamarthi Chandralekha and another ...Plaintiffs
And
Murari Vijayalakshmi and 7 others ...Defendants

Defendant No.3:
Puli Dhanlakshmi, W/o. Ram Babu,
R/o Flat No.D4, D.No.74-11-3/15,
Karthikeya Enclave, Prakash Nagar, Raja Mahendravaram, East Godavari District.

పై O.S.No. 376/2021 లో Plaintiffs అయిన Pamarthi Chandralekha మరియు ఆమె కుమారుడు అయిన Pamarthi Ashok, పై నెంబరు దావా లో Defendants అయిన Murari Vijayalakshmi మరియు 7 ఇతరుల పై Partition నిమిత్తం దావా దాఖలు చేసినారు. సదరు పై నెంబరు O.S లో మీరు మూడవ ప్రతివాది Puli Dhanlakshmi, W/o Ram Babu గార్కి దావా సమన్లు ఎన్ని పర్యాయములు పంపించిననూ ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా పై O.S.No. 376/2021 లో మీకు దావా సమన్లు జారీ చేయటం అయినది. కావున సదరు పై నెంబరు O.S పై ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ది.27-12-2022వ తేదీన ఉదయం 10-30 గంటలకు పై శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదాతేదీ:27-12-2022

ఇట్లు
M.Suresh Babu
Advocate For Plaintiffs
Machilipatnam